తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం,20.10.2024 | పేజీలు : 08
Follow :

# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై

# ఉద్యమానికి సిద్ధం



టిఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి.

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఆదివారం ఉదయం 11 గంటలకు టిఎన్జీవో భవన్ లో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్య మైనటువంటి ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్యులైనటువంటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ మీటింగ్ భవిష్యత్ కార్యాచరణ, జేఏసీ ఏర్పాటు పై సుదీర్ఘ చర్చకు జేఏసీ బాగస్వామ్య పక్షాలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యోగుల న్యాయప రమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యోగుల న్యాయప రమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్లైన్ చివరి తేది విధించడాన్ని కరీంనగర్ జిల్లా జేఏసీ పక్షాన స్వాగతిస్తున్నా మన్నారు. రోజు రోజుకు నిత్యవసరాల సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కరెంటు బిల్లులు, ఇంటి కిరా యిలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోతున్నాయి కానీ మా ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కరువు బత్యం డి ఏ ఆరు నెలలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారుమా ఆకలిని తీర్చవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని మా ఆకలిని తీర్చమని కోరుతే ప్రభుత్వంపై ఉద్యమం చేసినట్లు కాదని బిడ్డ ఏడుపును గమనించిన తల్లి పాలిచ్చి ఆకలిని తీరుస్తుందో ప్రభుత్వం కూడా మాకు రావలసిన రాయితీలు ఇచ్చి మా ఆకలిని తీర్చవలసిందిగా కోరుచున్నా మని ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీఓ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, టీజీవో నాయకులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ హరిమిందర్ సింగ్, సుమంత్ రావు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ భరద్వాజ్, నేరెళ్ల కిషన్, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పోల్ కిషన్, నాగరాజు కామ సతీష్ సందీప్ ప్రభాకర్ నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, డ్రైవర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మరణించిన పోలీస్ అధికారులకుటుంబాలకు

# భద్రత చెక్కులు అందజేత

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తూ.. అనారోగ్య కారణంగా మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు భద్రత చెక్కలను శనివారం రోజు అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ అందజేసారు. సీసీఆర్బి లో విధులు నిర్వహిస్తున్న కె.లింగారెడ్డి గుండెపోటుతో మరణించగా, భద్రత విభాగం నుండి మంజూరైనా, 16 లక్షల రూపాయల చెక్కును వారి భార్య కు,ఏ.ఆర్. విభాగంలో విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణంగా మృతిచెందిన హెడ్ కాన్స్టేబుల్ ఎం.శ్రీనివాస్ కి భద్రత విభాగం నుండి మంజూరైన 8 లక్షల రూపాయల చెక్కును వారి భార్య కు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ.. గుండెపోటుతో మృతిచెందిన కానిస్టేబుల్ టి.కుమారస్వామి ఎక్స్గ్రేషియా భద్రత చెక్కు 8 లక్షల రూపాయలను వారి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీతో పాటు సీపీవో జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి పాల్గొన్నారు.



# ఎల్లంపల్లి నీటిని గోదారిలోకి విడుదల చెయ్యాలి..

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.. మాజీ ఎమ్మెల్యే చందర్**

గోదావరిఖని, జనం సాక్షి:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయకుండా ప్రజలను, రైతులను సిఎం రేవంత్ రెడ్డి మె?సం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేసారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ విమర్శించారు. జనగామ గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారం కోసం జనగామ గ్రామ శివారులోని గోదావరి నది ఇసుకలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి వారు వంట మిగతా 2లో..

# రైతు భరోసా అందించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు.**

ఆర్మూర్, అక్టోబర్ 19 ( జనం సాక్షి):ఎన్నికల్లో అమలు కానీ అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ రైతు భరోసా అందించక లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని ఆర్మూర్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.రుణమాఫీ, రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో రెండు నెలలు సర్వేలంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల్లో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. రైతుల ఖాతాల్లోకి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేసి వారి ఖాతాల్లో జమ

మిగతా 2లో..





# పెండింగ్ ధరణి దరఖాస్తులపై దృష్టిసారించాలి

**పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**పాలకుర్తి తాసిల్దార్ కార్యాలయాన్ని**

**తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**యైటింక్లయిన్ కాలనీ (పాలకుర్తి) అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ధరణి అప్లికేషన్లు పెండింగ్ ఉండకుండా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాలకుర్తి మండలంలో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలపై దాడి దోషులకు శిక్షించాలి

**నిరసనగా భారీ ర్యాలీ.. తాహసిల్దార్ కు పోలీసులకు ఫిర్యాదు**

రాయికల్ అక్టోబర్19(జనంసాక్షి):హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి లో అగంతకులు చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి చూసిన హిందువులు అమ్మవారి భక్తులు తీవ్రమైన ఆవేదన మరియు ఆగ్రహానికి గురయ్యారు, రాయికల్ పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ నుండి అంగడి బజార్ మీదుగా మిగతా 2లో..



# 'జమిలి' ప్రతిపాదన వ్యతిరేకించండి

**సీపీఐ (ఏం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం ఎరవెల్లి ముత్యం రావు అధ్యక్షతన గోదావరిఖని శ్రామిక భవన్లో జరిగింది, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థల కు ఏకకాలంలో ఎన్నికలు (జమిలి ఎన్నికలు) నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించింది. ఇందులో ఆశ్చర్య పడాల్సిందేమీ లేదు. ఎందుకంటే మాజీ రాష్ట్రపతి నాయకత్వం వహించిన ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుదారులతో కూడి ఉంది. మానస పుత్రిక ఒకే నాయకుడి సారధ్యంలో ఉండే. ఏకీకృత రర్పాటుచేయాలని అది కోరుకుంటుంది. ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే నాయకుడు అన్న నినాదానికి ఇది కొన సాగింపు మాత్రమే. ఇది బీజేపీ యొక్క ఫాసిస్టు దృక్పథాన్ని తెలియజేస్తుంది. జమిలి ఎన్నికల వలన అభివృద్ధి కార్యక్రమాలకు




విఘాతం కలిగించడాన్ని నివారిస్తుందన్న పసలేని వాదనలను బీజేపీ ముందుకు తెస్తోంది. 2024 పార్లమెంట్ కేటాయించిన సొమ్ము రూ.466 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు, రవాణా, సిబ్బంది తరలింపు తదితర అవసరాల కోసం మరికొంత సొమ్ము ఖర్చు చేసాయి. అన్నీ కలిపినా ఇది ఏమంత పెద్ద ఖర్చు కాదు. మిగిలిన సంవత్సరాలకు అయిన ఖర్చు ఇంత కన్నా చాలతక్కువ. ఇక అభివృద్ధి వరకూ వస్తే 1967 నుండి ఇప్పటీ వరకు తరుచుగా జరుగుతున్న అభివృద్ధిని నిరోధించినట్లు దాఖలాలు లేవు.జమిలి ఎన్నికలు జరిపితే రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, మిగతా 2లో..

## పాఠశాల స్థాయి నుండే ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చోదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలకు విద్యార్థులు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)ప్రతీ రోజు కళాశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతీ రోజూ కళాశాలకు రావాలని, అటెండెన్స్ ప్రతీ రోజూ ఉండాలని, లెక్చరర్ చెప్పిన పాఠాల్ని ఏ రోజు కారోజు అర్థం చేసుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ కు తెలియజేయాలని అన్నారు. తమ పిల్లలు రోజు కళాశాలకు వెళుతున్నారా లేదా తెలుసుకోవాలని, విద్యార్థులు హాజరైనది లేనిది పేరెంట్స్ కు తెలపాలని, అందుకు ప్రతీ విద్యార్థి పేరెంట్స్ సెల్ ఫోన్ కళాశాలలో నమోదు చేయాలని, ఏ విద్యార్థి అయితే కళాశాలకు అబ్సెంట్ అయితే అట్టి విషయాన్ని సంబంధిత పేరెంట్స్ కు తెలపాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఆర్టీసి బస్సులు కళాశాల వద్ద ఆపడానికి, వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం సమయానుకూలంగా బస్సులను నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. కళాశాలల్లో మంచినీటి సమస్యను పరిశీలిస్తామని తెలిపారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ జి. శంకర్ మాట్లాడుతూ, కళాశాలలో 299 మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రతీ రోజూ 100 నుండి 150 మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్నారని, లెక్చరర్స్ చెప్పే లెసన్స్ కు తప్పని సరిగా హాజరై, ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. ప్రతీ నెల పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. పిల్లలు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చినప్పటికీ మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వెళ్తున్నారని, టిఫిన్ డబ్బా తెచ్చుకోలేదని విద్యార్థులు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు పిల్లలకు సమయానికి భోజనం ఏర్పాటు చేసి ప్రతీ రోజు కళాశాలకు హాజరయ్యేవిధంగా పేరెంట్స్ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సలాం, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు :జిల్లా ఎస్పీ వెల్లడి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)రోడ్డు ప్రమాదాల నివారణకై జిల్లాలోని పాఠశాలల విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లని జిల్లా ఎస్పి సింధు శర్మ వెల్లడించారు.పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై శనివారం అవగాహన కల్పించారు.పాఠశాల స్థాయి, విద్యార్థి దశ నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించుకోవాలని పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన మరియు క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ, మాట్లాడుతూ 61 ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులులను 122 మందిని సెలెక్ట్ చేసి రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని తెలిపారు.ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లోరోడ్డు భద్రత విషయములో అవగాహన కల్పించవచ్చు అన్నారు. జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చోదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగమ్య గోచరంగా రైతు వేదికలు



నిజాంసాగర్ అక్టోబర్ 19 (జనంసాక్షి) గత ప్రభుత్వంలో రైతుల ఉపయోగం కోసం లక్షలు వెచ్చించి రైతు వేదికల భవనాలను నిర్మాణం చేసింది. ప్రస్తుతం రైతు వేదికల భవనాలను పట్టించుకునే నాధుడే కరవయ్యారు. ఉమ్మడి నిజాంసాగర్ మండలాల్లో నాలుగు రైతు వేదిక భవనాలను నిర్మించారు. ఒక్కో భవనానికి సుమారుగా 20 నుండి 25 లక్షలు వెచ్చించారు. నిర్మించిన కొన్ని నెలలు వాటి బాగోగులను చక్కగా చూసుకున్నారు. ప్రస్తుతం వాటిని ఉద్దేవారు కూడా నేను ఈ పరిస్థితి నెలకొంది.నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి లో నిర్మించిన రైతు వేదిక భవనం దీనస్థితిలో ఉంది. కాంట్రాక్టర్ ఇష్ట రీతిగా నిర్మించి బిల్లులు లేపుకున్నారని పలువురు అంటున్నారు. రైతు వేదికలో బాత్రూం పూర్తిగా నిర్మించలేదని తలుపులు నాసిరకం పెట్టారని అవి కొన్నాళ్లకి విరిగిపోయాయని పలువురు అంటున్నారు.ప్రస్తుతం రైతు వేదిక భవనానికి డోర్లు కూడా లేవు ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతు వేదిక భవనాలను మరమ్మతులు చేసి రైతుల సమావేశాలకు పనికొచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు .మండల వ్యవసాయ అధికారి అమర ప్రసాద్ వివరణఉమ్మడి నిజాంసాగర్ మండలాల్లో నాలుగు రైతువేదిక భవనాలను నిర్మించారు వాటిలో కొన్ని భావనలు రైతులకు చక్కగా ఉపయోగపడుతున్నాయి. వడ్డేపల్లి లో నిర్మించిన రైతు వేదిక భవనంలో సమస్యలు ఉన్నాయి. కాంట్రాక్టర్ బాత్రూం నిర్మాణం పూర్తిగా చేయలేదు. డోర్లు నాసిరకం వాడడంతో అవి కొన్నాళ్లకే చెడిపోయాయి. త్వరలోనే మరమ్మతులు చేయించి వాడుకలోనికి తీసుకువస్తాం.

## ముస్లింల భారీ ర్యాలీ విజయవంతం



బిచ్కుంద అక్టోబర్ 19 (జనంసాక్షి) మహ్మద్ ప్రవక్తపై యతి నర్సింగానంద్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ముస్లింలు శనివారం ఉదయం శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కర్రూ తమ విధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు, ప్రజలు మాట్లాడుతూ అన్ని మతాల వారు సమానంగా మన దేశంలో జీవిస్తారని, లౌకిక దేశంలో అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నామన్నారు. ఏ మతాన్ని కించ పరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ముస్లిం మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యతి నర్సింగానంద్ వ్యాఖ్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. అతనిపై వెంటనే కేసులు నమోదు చేసి, ఈ తరహా వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. మస్జిద్ ఆబేదీన్ నుండి ర్యాలీ ప్రారంభించి ఎమ్మార్వో కార్యాలయంలో అనంతరం పోలీసు స్టేషన్ లో నర్సింగానంద్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి గ్రామాల నుంచి యువకులు ప్రజలు తరలివచ్చి ర్యాలిని విజయవంతం చేశారు.

## పార్ట్ 2 పాఠ్యపుస్తకాల పంపిణీ



నిజాంసాగర్ అక్టోబర్ 19 (జనంసాక్షి) మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శనివారం నాడు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను పార్ట్ 2 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ప్రభుత్వం రెండో విడత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మండలానికి 4,500 పాఠ్యపుస్తకాలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ రామచందర్ ఉపాధ్యాయులు సంఘమిత్ర ,సిఆర్పిలు బి. శ్రీధర్ కుమార్ ,పి. నర్సింలు ఐ ఈ ఆర్పి సాయిలు, కార్యాలయసిబ్బంది రాజు ,అనిల్, పంచాక్షరి పాల్గొన్నారు.

## జోరుగా బెల్టు షాపుల నిర్వహణ



నిజాంసాగర్ అక్టోబర్ 19 (జనంసాక్షి) ఉమ్మడి నిజం సాగర్ మండలాల్లో అక్రమ బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది. ఒక్కో గ్రామంలో రెండు నుండి మూడు వరకు బెల్టు షాపులు ఉన్నాయి. గ్రామాల్లో రెండు నుండి మూడు లక్షల వరకు వేలంపాటలో పాడి ఇష్టా రీతిగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు బెల్ట్ షాపుల యజమానులు అధికంగా వసూలు చేస్తున్నారు. నిజాంసాగర్ వైన్స్ నుండి ఆటోలో ఇతర వాహనాల్లో గ్రామాలకు తరలించి యదేచ్చగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు.దునికి వైన్స్ యజమానులు సహాయ సహకారాలు అందిస్తున్నారని పలువురు అంటున్నారు. మండలంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నామాపూర్ రాంరెడ్డి పల్లెలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ తలారి రాణి నర్సింలు



**ముస్తాబాద్ అక్టోబర్ 19(జనం సాక్షి )** ముస్తాబాద్ మండలంలో నిమహిళ సంఘాల ఆధ్వర్యంలో నామపూర్, రాం రెడ్డి పల్లి గ్రామంలో ఏర్పటు చేసిన కొనుగోలు కేంద్రాలను. కాంగ్రెస్ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు రైతుల తో కలిసి పోతుగల్ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తు . రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అవుతుందన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తమ ప్రభుత్వం మద్దతు ధర, రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ రకం రూ. 2320, బి గ్రేడ్ రూ. 2300 మద్దతు ధర పొందాలని, ధాన్యం విక్రయించిన వారంలోగా రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు.రై తులతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంతరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చి త్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుమూల రాంరెడ్డి, డైరెక్టర్లు రాగం కొమురయ్య మామిళ్ల శ్రీకాంత్ కొండాపూర్ మాజీ సర్పంచ్ తనయుడు యారటి కరుణాకర్, సెస్ మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు కొండ రాజిరెడ్డి, ఐకెపి సీసీలు బాబు, రమేష్, సరోజ, పద్మ రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

## బీడీ కార్మికులు అందరికీ 4016 జీవన మృతి ఇవ్వాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)**2014, సంవ త్సరం కటాప్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా బీడీ పరిశ్రమలో పనిచేసే అందరికీ రూ,4016 జీవన భృతి ఇవ్వాలని, మాచారెడ్డి లో శనివారం బారీ ర్యాలి నిర్వహించి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు.కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రం బస్టాండ్ నుండి,భారీర్యాలి యం,పీ,డి,ఓ, కార్యాలయ ముట్టడి,అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ, ఆధ్వర్యంలో బీడీ పరిశ్రమలో పనిచేయు కార్మికులకు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2014,పిబ్రవరి 28,తేదీ కటాఫ్ తేదీని తొలగించి ,2016, రూపాయల జీవన భృతిని 4016,, రూపాయలకు పెంచి ఇవ్వాలని ఇన్ చార్జి యం, పి,డిఓ ,నాగరాజు,కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు,రాష్ట్ర నాయకులు, నగారపు యెల్లయ్య, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ, రాష్ట్ర అధ్యక్షురాలు ,అనూసుయ,రాష్ట్ర నాయకురాలువెంకట లక్ష్మి, కుర్తి లింగం,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికి అమలు చేయనందున బీడీ కార్మికులు రోడ్డుపై ఆందోళన చేయడం జరుగుతుందని, బీడీ కార్మికుల ఓట్లతో అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం సిగ్గు చేటని,ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి బీడీ పరిశ్రమ లో పనిచేయు, బీడీ కార్మికులకు ఇవ్వాలని లేనిచో రానున్న స్థానిక ఎన్నికలలో బీడీ కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర,ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు, నగారపు యెల్లయ్య, రాష్ట్ర కోషదికారి సైయ్యద్,కామారెడ్డి కుర్తి లింగం,బిఎల్ టీయూ జిల్లా నాయకులు నాంపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన సేవలపై న్యాయవాదుల అవగాహన

**బిచ్కుంద అక్టోబర్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలకేంద్ర వాసి (కామారెడ్డి జిల్లా తెలంగాణ హై కోర్టు) అయినటువంటి అడ్వకేట్ మనోజ్ రాథోడ్ ప్రజలకు న్యాయపరమైన సేవలను అందించటం కోసం గత సంవత్సరం నుండి తన అడ్వకేట్ బృందంతో సోషల్ మీడియా ఫేస్బుక్ వాట్సాప్ మాధ్యమాలలో న్యాయసలహాలు అనే గ్రూప్ ద్వారా ప్రజలకు సులభతరంగా న్యాయ సేవలను అందిస్తున్నారు. దీని ద్వారా ప్రజలలో మంచి మన్ననను పొందుతున్నారు. నిర్వహిస్తున్న ఈ సామాజిక మాధ్యమాల్లో అన్ని జిల్లాలకు సంబంధించిన న్యాయవాదులు ఉన్నారు. దీనిని ఉద్దేశించి అడ్వకేట్ మనోజ్ రాథోడ్ తమ అడ్వకేట్ బృందానికి మరియు తమ అడ్వకేట్ మిత్రులు అయినటువంటి షరీఫ్, హేమచంద్ర, హరీష్, సునీత, రమేష్, ఈశ్వర్ గౌడ్, గంగరాజు, దూద్య నాయక్, రాహుల్, వాసుదేవ్ ెజ్యోతి, సందీప్ మోసిన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# ప్రతి మహిళ ఆత్మరక్షణార్థం కర్రసాము నేర్చుకోవాలి

### జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్



సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 19 (జనం సాక్షి)హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గత 15 రోజుల పాటు కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు శనివారం సిరిసిల్ల లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పున్నంచందర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రాధికా జైస్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలకు ఆత్మరక్షణలో కర్ర సాము చాలా ఉపయోగపడుతుందని అని.ప్రతి మహిళ కర్ర సాము నేర్చుకునేందుకు ముందుకురావాలనిఅన్నారు.హెల్పింగ్ హార్ట్స్ ఉచిత కర్ర సాము శిక్షణ ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా అంతటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికిము ందుకురావాలని హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థను కోరారు.70 మందిబాలికలు,మహిళలు కర్ర సాములో శిక్షణ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు కె. పున్నంచందర్ మాట్లాడుతు యువతుల్లో,మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యంగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.కుంగ్ ఫు మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ 150 మంది పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రధానం చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య, హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థవ్యవస్థా పకులుక నుకుంట్లపున్నంచందర్, కుంగ్ ఫు మాస్టర్ వి.శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ చింతోజు భాస్కర్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల, ఎ .వేణు, శ్రీనివాస్ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్ యాక్టింగ్ ప్రమోషన్ కల్పించాలి

### సిఐటియూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 19 (జనంసాక్షి) :** సింగరేణి లో పని చేస్తున్న బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్, యాక్టింగ్ ప్రమోషన్ కల్పించాలని సిఐటియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత రెండు నెలల కిందట సింగరేణి యాజమాన్యం 190/240 మస్టర్లు నిండిన అండర్ గ్రౌండ్ / సర్ఫేలో పనిచేస్తున్న బదిలీ వర్కర్లని జనరల్ మజ్దూర్గా రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించిన ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదని, దీనితో యాజమాన్యం ప్రకటించినప్పుడు ఆనందపడిన బదిలీ వర్కర్స్ ఇప్పుడు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా యాక్టింగ్పై ఇచ్చే ప్రమోషన్లను ఇవ్వకుండా రాజకీయ ప్రాబల్యంతో గత కొద్ది సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వకుండా వేరే వారికి ఇస్తూ యాక్టింగ్ చేస్తున్న కార్మికులను ఆర్థిక, మానసికంగా నష్టపోతున్నారని ఇట్టి విషయంలో సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సినటువంటి ప్రమోషన్లను న్యాయబద్ధంగా ఇవ్వాలని, ఈ విషయంపై సర్కులర్లు పట్టుకొని వేదికల మీద ఫోటోలు దిగే గెలిచిన ప్రాతినిధ్య సంఘల నాయకులు ఎందుకు స్పందించడం లేదని, యాజమాన్యం ఎవరైనా రాజకీయ నాయకులు చెబితేనే ఆర్డర్లు ఇస్తారా అన్న అనుమానం కార్మికులలో కలుగుతుందని, కార్మికులలో నమ్మకం పోగొట్టుకోకుండా భవిష్యత్తులో సైతం కొత్తగా విధుల్లో చేరుతున్న బదిలీ వర్కర్ కార్మికులందరికీ మస్టర్లు నిండిన వెంటనే ప్రతి సంవత్సరం జనవరిలో రెగ్యులర్ చేసేలా చేయాలన్నారు. యాక్టింగ్ పై పని చేస్తున్న కార్మికులకి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి ముత్యం రావు , ఆర్జిటు అధ్యక్షులు వినయ్, కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, పెద్దపెల్లి జిల్లా సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి, ఉపాధ్యక్షులు వెంకన్న, సంతోష్, రామ్ సాగర్, రాంప్రసాద్, సంపత్, నరసింహ, నరహరి, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో మందులు లేవు సిబ్బంది కొరత



**ముస్తాబాద్ అక్టోబర్ 19( జనం సాక్షి)** పట్టించుకునే నాధుడు లేడు. సీజనల్ వ్యాధులతో పడకేసిన ప్రభుత్వ వైద్యం.బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక దవాఖానలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతున్న శీలం స్వామి. ప్రభుత్వ ధవాఖానను సందర్శించి కనీసం బిపి, షుగర్, దగ్గుటానీకు, లేవు దయనీయ పరిస్థితిపై మండల వైద్యాధికారిణి డాక్టర్ గీతాంజలి గారితో మాట్లాడిన నాయకులు. ఫార్మసీలో ఉన్న మందుల వివరాలు ఫార్మసిస్ట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శీలం స్వామి, మెంగని మనోహర్ మాట్లాడుతూ (24 గంటలు 7 రోజులు) ముగ్గురు స్టఫ్ నర్సులు ఉండాల్సిన ఈ ఆసుపత్రిలో ఒక్క స్టాఫ్ నర్సు ఉండటమెంటని, గత మార్చి నుండి ఒక్క ప్రసవం కూడా దవాఖానలో జరగకపోవడం ఇది పేదలపట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. నాడు కేసీఆర్ గారి ప్రభుత్వం పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దవాఖానలో అన్నీరకాల మందులు అందుబాటులో ఉంచారని, వృద్ధులకు ఇబ్బంది లేకుండా అన్ని గోలీలను మందులను అందించారని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రేద్ద వహించారని వారు రక్తహీనకు గురికావద్దని ఐరన్ మాత్రలు, న్యూట్రిషన్ కిట్లు, పౌష్టికాహారం అందించారని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిలు జరిగేలా చర్యలు తీసుకున్నారని ప్రసూతి తర్వాత తల్లి బిడ్డను క్షేమంగా ప్రభుత్వ వాహనంలో ఇంటికి చేర్చి అమ్మాయి పుడితే 13000 అబ్బాయి పుడితే 12000 అందించి పేదవారికి అండగా బీఆర్ఎస్ సర్కార్ ఉంటే... ఇనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, పేద ప్రజలను, వృద్ధులను, గర్భిణీ స్త్రీలకు సరైన వైద్యం అందించకుండా ఆగం చేస్తుందని అన్నారు. ఇది కేవలం ముస్తాబాద్ మండలంలోనే కాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదే పరిస్థితి ఉన్నదని, పక్షం రోజుల్లో ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ దవాఖానలపై దృష్టి పెట్టకుంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది శేఖర్, కిట్టు, బాధవేణి మహేష్, యండి. జహంగీర్, నరేంద్రచారి, బండ గణేష్, ఈస ప్రశాంత్, బండారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** :ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 375 లోని ప్రభుత్వ భూమి 23 ఎకరాల 8 గుంటల సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిలా వనపర్తి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తయిందని, బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో అదనపు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్స్ తహసిల్దార్ ఆయూబిద్దున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి రక్షణ పై అవగాహన



**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ. కోయ శ్రీహర్ష మరియు అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థల) జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు శని వారం జిల్లా సంక్షేమ అధికారి ఎన్. వేణుగోపాల్ మరియు జిల్లా పర్యవేక్షకులు.కె. రాజయ్య జిల్లా సంక్షేమ కార్యాలయం లో ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్య మరియు గృహ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు రక్షణ మరియు సౌకర్యాలు కల్పిస్తామని సూచించారు. అదేవిధంగా జిల్లా మహిళ సాధికారత కేంద్ర బృందం సమాజంలో ట్రాన్స్ జెండర్లు ఎదుర్కుంటున్నటువంటి లింగ వివక్షత పట్ల ఎదుర్కుంటున్న సమస్యలపై, సామాజిక భద్రత, ఆర్థిక నిర్మూలన, స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, బ్యాంక్ రుణాలు, జీవిత భీమలు, ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీడీపీవో – ఆర్. అలేఖ్య, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్ కుమార్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ కౌన్సిలర్ సి.హెచ్. సమత, ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు – కామేశ్వరి, కావ్య, సాలోని, లాస్య, అలకనంద, ధరణి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితోనే కుల గణన

### మంత్రి పొన్నం ను సన్మానించిన శ్రీమన్నారాయణ



**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** : రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ బీసీ కుల గణన బీసీల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేస్తున్న కృషిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నా రాయణ అభినందించారు శనివారం హైదరాబాద్ లో మంత్రి నివాసంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి పూల బోకే తాడూరు శ్రీమన్నారాయణ అందించారు.ఈ సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మరియు స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లపై చర్చించారు.రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ వర్గాల ప్రజలు అస్తిత్వ సంక్షోభ పరిష్కారము లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైందని అన్నారు. బీసీ సమాజానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే బిసి కులగనన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలను తుడిచి ెట్టేయడానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. బీసీల ప్రయోజనాలు సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారానే పరిష్కరింపబడుతాయని సంపూర్ణ విశ్వాస ంతోషాలు బీసీలు ఉన్నట్లు పొన్నం ప్రభాకర్ దృష్టికి తాడూరి శ్రీమన్నారాయణ తీసుకెళ్లారు.

## బి ఆర్ ఎస్ నాయకులు గుర్రం మల్లారెడ్డి కుటుంబాన్ని

### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి

**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** : ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ స్ నాయకుడు గుర్రం మల్లరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన కుటుంబాన్ని శనివారం పెద్ద పల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ వారి మరణం బి ఆర్ స్ పార్టికి తీరని లోటుఅనీ కంట తడి పెట్టుకోవడం జరిగింది.వారితో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు,మండలఅధ్యక్షులు బైరిరెడ్డి రాంరెడ్డి,నాయకులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డీ,బద్దం తిరుపతి రెడ్డి, బాసంపెల్లి రాజేశం,సుజికి రాజేశ్వర్ రెడ్డి, తీపిరెడ్డి రవీందర్ రెడ్డి, మీసారాగండ మల్లేశం, చిగుర్ల జగన్ ,బసంపల్లి వినోద్,న్యాథరీ పోచాలు, కావాంపల్లి బాపయ్య, ఉన్నారు.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** : జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు.పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోబో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లోబీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం



**పెద్దపల్లి,అక్టోబర్ 19(జనంసాక్షి)** : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు సిరి ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రముఖ సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అయిన తిరునగరి శ్రీహరి చే విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి, వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే పిల్లలు ఎలాంటి ప్రవర్తన అలవర్చుకోవాలి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలతో ఎలా ప్రవర్తించాలి, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పిల్లలలో ఉండాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు. తన ఉపన్యాసంలో పిల్లలను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు విషయాలను చెప్పిస్తూ, మిగతా పిల్లలకు కూడా మన ఆలోచనా విధానం ఎలా ఉంటే మనల్ని అందరూ గుర్తిస్తారు అనే విషయాలను వారు ప్రత్యక్షంగా నేర్చుకునేలా వివరించారు. పిల్లలు ఏకాగ్రతతో టీచర్లు చెప్పిన పాఠాలను విని, మళ్ళీ ఒకసారి చదువుకుంటే అది చాలా రోజులు గుర్తుండిపోతుందని, అందుకే పిల్లలంతా తమ లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల, క్రమశిక్షణ ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. మనల్ని మనం నమ్మితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు. అందుకే ముందుగా మన పట్ల మనకి నమ్మకం ఉండాలన్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో పిల్లలంతా సోషల్ మీడియా ప్రభావంతో తమ చదువుని నిర్లక్ష్యం చేస్తూ, తమ ప్రవర్తన, క్రమశిక్షణ లేకుండా తయారవుతున్నారు అని, ఈ రకమైన మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం వల్ల వారు కొంతనైన మారి, సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలనే ఒక ఆశయంతో ఈ రోజు ప్రముఖ మోటివేటర్ శ్రీహరి చే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపి, పిల్లలకి అద్భుతమైన విషయాలను చెప్పి, వారిలో మార్పు వచ్చేలా కృషి చేసిన శ్రీహరి కి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ముగింపు



**జగిత్యాల బ్యూరో , అక్టోబర్ 19,(జనం సాక్షి)** జగిత్యాల లోని ఎస్ . కె .యన్.ఆర్. డిగ్రి కలశాల మైదానంలో జరుగుతున్న జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా రెండోరోజు అండర్ 14మరియు అండర్ 17బాలురకు అథ్లెటిక్స్ నిర్వహించినట్లు జిల్లా విద్యా ధికారి బి.జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఇందులో గెలుపొందిన విజేత ులకు ఎస్. కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మెడల్స్ అందజేశారు. ఈ పోటీల నిర్వహణలో జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, పిడి లు క్రిష్ణ ప్రసాద్, అంజయ్య,పుష్పలత, వెంకటలక్ష్మి, సాగర్, వేణు, భాస్కర్, అంజయ్య,కిషోర్,ప్రశాంత్, బూమేశ్ లు పాల్గొన్నారు.

## గాంధారి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 ని పురస్కరించుకొని గాంధారి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను గాంధారి పేరు స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులందరికీ అవగాహన కార్యక్రమం కల్పించడమైనది. ఈ అవగాహన కార్యక్రమం నందు పోలీస్ స్టేషన్ వారు పోలీసు వ్యవసాయ ఎలా పనిచేస్తుందో తెలియజేయడంతో పాటు పోలీస్ స్టేషన్లో గల ఆయుధాల గురించి విద్యార్థులకు గాంధారి ఎస్ ఐ అవగాహన కల్పించారు.

## ఎడపల్లిలో గుర్తుతెలియని శవాన్ని గుర్తించిన పోలీసులు

### జాన్కంపేటలో మరో గుర్తుతెలియని మహిళ

**ఎడపల్లి, అక్టోబర్ 19 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని పెద్దఫూల్ బ్రిడ్జి కింద శనివారం ఓ గుర్తు తెలియని మహిళ శవాన్ని తడిపల్లి పోలీసులు గుర్తించారు. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఎడపల్లి కార్యదర్శి బొల్లపల్లి నాగరాజు పోలీస్ స్టేషన్ కు వచ్చి సదరు మహిళ శవాన్ని గుర్తించినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎడపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఎడపల్లి కార్యదర్శి బొల్లపల్లి నాగరాజుకు ఫోన్ చేసి ఊరు శివారు ప్రాంతంలోని పెద్దఫూల్ బ్రిడ్జి వద్ద ఒక గుర్తు తెలియని, గుర్తు పట్టడానికి వీలు లేని ఒక శవం పడి ఉందనే సమాచారం ఇవ్వగా వెంటనే సెక్రటరీ వెళ్లి చూడగా నిజంగానే అక్కడ ఒక శవం ఉందని అందజా 30 రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చునని శరీర భాగాలు అన్ని కూడా కమిలిపోయి ఉందని అట్టి విషయం మీద కార్యదర్శి ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం పిలిపించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎడపల్లి ఎస్సై వివరించారు.జాన్కంపేట సీటీసి చెరువు వద్ద అలాగే మండలంలోని జాన్కంపేట్ సి టి సి దగ్గరలో గల చెరువు వద్ద శనివారం గుర్తుతెలియని వృద్ధ మహిళ శవాన్ని గుర్తించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# ఆర్ జీ-1 ఏ రియాలో మల్టి డి పార్ట్మెంటల్ కమిటీ సమావేశం



**గోదావరిఖని, జనం సాక్షి:** ఆర్.జి. 1 ఏరియాలోని జియం ఆఫీసు, సివిల్, ఏరియా వర్క్షాప్, ల్యాబ్, సి.యస్.పి,ఏరియ హాస్పటల్ వివిధ డిపార్ట్మెంట్స్ కు సంభందించిన అధికారులు, ఉద్యోగులతో ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం చంద్రశేఖర్, ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.జి. 1 ఆధ్వర్యంలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహించడం జరిగినది. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సందేశాత్మక విడియోను ప్రదర్శించడము జరిగినది. మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. కంపెని చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు వివరించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరుచుటకు చేపట్టవలసిన ప్రణాళికలు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రమాద రహిత సింగరేణిగా "జీరో హార్మ్" సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలురగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కమిటి సభ్యులు ఆంజనేయులు, రాజన్న, డివి రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రవణ్ కుమార్, సారంగపాణి, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి



**సైదాపూర్ అక్టోబర్ 19 (జనం సాక్షి)** మండలంలోని సోమారం గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఈనెల 18 తేదీ శుక్రవారం రోజున కరీంనగర్ టౌన్ లో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో మంచిగా ప్రతిభ కనిపించిన సర్వేందర్, లౌకిక ,కుష్మాంజల్, సరూప్ రావు ,సుశాంత్ ,సాయి వర్ధన్ విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ కుమార్ ,జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వేణుగోపాలు , మాజీ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీలు కనకం సమ్మన్న, పోతన శ్రీనివాస్ సార్లు, ఉపాధ్యాయులు ఆదర్శ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులుఉయ్యాలవిష్ణువర్ధన్గౌడ్ విద్యార్థులను అభినందించారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి



**సైదాపూర్ అక్టోబర్ 19 (జనం సాక్షి)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని దుద్దెనపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఐకేపీ మహిళల తో ఆమె మాట్లాడుతూ రై తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలన్నారు. హమాలీల కొరతను తీర్చేందుకు అవసరమైన లేబర్ల ను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులను సంప్రదించి గన్నీబ్యాగులను సమకూర్చుకో వాలన్నా రు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనావేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు వడ్లను తూర్పరా వట్టి వ్యవసాయ విస్తరణ అధికారి చే ఎఫ్ ఏ క్యూ సర్టిఫికెట్ తేమ శాతం 17 ఉన్న వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. ఉన్నతాధికారుల సాయం కోసం సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి సీఈఓ శ్రీధర్ తాళ్లపల్లి సమ్మయ్య నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాక విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు



**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి )** గాంధారి మండలం మేడిపల్లి గ్రామంలో కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సతీ సమేతంగా పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు జాజాల సురేందర్ గోమాతకు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం స్వామివారి విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అభిమానులు, ప్రజలుపెద్దఎత్తున తరలివచ్చికార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యాభివృద్ధికి స్టడీ కార్నర్ దోహదం జిల్లా విద్యాధికారి మాధవి

**రామగిరి, జనం సాక్షి:** ఒక విద్యార్థి అభివృద్ధికి స్టడీ కార్నర్ ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. ఈమేరకు మండలంలోని బేగంపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్క రాంకిషన్ రావు తన మిత్రులు తులసీరావు, డా. రవితేజ, శ్యాంల సహకారంతో పదో తరగతిలోని 23 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2200 చొప్పున మొత్తం రూ.50,800 విలువ గల స్టడీ కార్నర్ కొనుగోలు చేసి శనివారం పాఠశాల ఆవరణలో డీఈవో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే తన బాధ్యత అని గాకుండా వారి అభివృద్ధి కోసం ఇలాంటి సహకారం అందించడం పట్ల అభినందించారు. పదో తరగతి విద్యార్థులకు ఈ స్టడీ కార్నర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదువులో రాణించేందుకు దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లూర్దు మేరి, ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతారాణి, మంగ, స్వరూపరాణి, శ్రీదేవి, శ్రీనివాస్ తోపాటు గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలి అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**గోదావరిఖని,జనం సాక్షి:** ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాలకుర్తి మండలం లో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ జ్యోతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో మాధవి



**ముత్తారం(జనంసాక్షి)** ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం రోజున జిల్లా విద్యాధికారి డి మాధవి సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థుల యొక్క ప్రగతి రాబోయే వార్షిక పరీక్షలలో అత్యధిక విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని ఉపాధ్యాయులు సూచించిన అంశాలను రోజువారిగా చదివి ఉపాధ్యాయులకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో అన్ని రకాల వనరులు ఉన్నాయి కావున వాటిని వినియోగించుకొని మెరుగైన విద్యను ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు తక్కువ ప్రగతి కలిగి ఉన్న విద్యార్థులను దత్తత తీసుకొని వారి ప్రగతి మెరుగ అయ్యేలా వారికి సులభతరంగా విద్య బోధన చేయాలని సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ రాజ్యం, ఉపాధ్యాయులు జక్కం శ్రీనివాస్ , కనకం శ్రీనివాస్, చంద్రశేఖర్, చంద్రమౌళి, సుజాత, నరేందర్, రాధ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేసిన ప్రిన్సిపల్ సదానందం



**రామగుండం, జనం సాక్షి:** అంతర్గాం మండలంలో గల ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్యా విద్యా ర్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 15 వరకు నిర్వహించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పి సదానందం తెలిపారు. ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్స్ అందజేశారు ప్రిన్సిపల్. 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు రెగ్యులర్ సబ్జెక్టులతో పాటు వృత్తి విద్య కోర్సులను అందిస్తున్నామని మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ హెల్త్ కేర్ విభాగాలలో 10 మంది విద్యార్థులకు గోదావరి ఖని లోని ఓయాసిస్ కంప్యూటర్స్, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శిక్షణా ఇచ్చామన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సదానందం కో-ఆర్డినేటర్ హిమాసాగర్ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు, ఇంటర్న్ షిప్ యొక్క ఉపయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిజిటి జే శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఒకేషనల్ ట్రైనర్స్, ఏఏపి మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎ.పి.ఎ ఎస్వోటు జిఎం

**రామగిరి,జనం సాక్షి:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటు జిఎం బి. సత్య నారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూపాక రాంచందర్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.